# రైతు భీమా పథకం కింద రైతులు రైతు వేదికల్లో దరఖాస్తు చేసుకోవాలి



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 11:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా-2025-26 భీమా సంవత్సరం కింద కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన వారు5 జూన్ 2025 వరకు భూభారతిలో డిజిటల్ సంతకం అయి ఉండాలి, ఇంతకుముందు దరఖాస్తు చేసుకోని 18-59 ఏళ్ల రైతులు ఈ నెల11 సోమవారం నుండి 13 వరకు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని రైతువేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నేరుగా దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ ఇంచార్జి ఎడిఎ డి. సైదానాయక్ విలేఖరులకు తెలిపారు. రైతు బీమా పథకం కింద నమోదైన రైతులు ఏ విధంగా మరణించినా (సహజ మరణం కూడా)వారి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందుతుందన్నారు. పథకం రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు రైతుబీమాకు అర్హులు. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే అన్నారు. 5 జూన్ 2025 వరకు కొత్తగా పాస్‌బుక్‌లు పొందిన రైతులతో పాటు, గతంలో అర్హత ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకోని రైతులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించటం జరుగుతుంది .రైతు బీమా చేసుకోవడానికి దరఖాస్తు ఫారంతో రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు,రైతు పట్టాదారు పాసుపుస్తకం లేదా 5 జున్ 2025 వరకు భూ భారతిలో డిజిటల్ సంతకం అయిన ఆన్లైన్ పత్రం,ఇంతకుముందు రైతు భీమా చేయించుకున్న రైతులు ఆధార్ కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా నామినీని మార్చాలనుకున్న క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖస్తూ ఇవ్వాలన్నారు. దరఖాస్తు ఫారం తప్పనిసరిగా రైతు వేదికకు వచ్చి ఇవ్వాలన్నారు.

## షాబునగర్లో 18 నెలల ప్రగతిపై ఇన్నిటింటికి ప్రచారం



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 11:-** మిర్యాలగూడ పట్టణం షాబునగర్ 34వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ 18 నెలల్లో చేసిన 18 ప్రభుత్వ పథకాల అయిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్ పై 500 రూపాయల సబ్సిడీ తదితర పథకాల గురించి గడపగడపకు వెళ్లి ప్రజలకు తెలిపారు. ప్రజా ప్రభుత్వం నెలకొల్పిన 18 నెలల్లోనే ఇన్ని పథకాల అమలు పట్ల వార్డు ప్రజల హర్షం తెలిపారు. కార్యక్రమంలో 34 వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఉబ్బపల్లి కాశయ్య, చాంద్ పాషా, రాపోలు శీను, ఎన్.వెంకటేశ్వర్లు , బిక్షపతి మరియు వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## గూడూరు శివారులో గుర్తు తెలియని మృతదేహం



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 11:-** మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారులోని శ్రీరామ్ ఫైనాన్స్ ముందున్న ఖాళీ స్థలంలో సోమవారం ఉదయం ఏడున్నర గంటలకు గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉన్నాడని గ్రామపంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేశారని రూరల్ ఎస్ఐ ఎం. లక్ష్మయ్య తెలిపారు. మృతుని శరీరంపై బూడిద రంగు హాఫ్ షర్టు పెద్ద గళ్ళు కల బూడిద రంగు లుంగీ ధరించి ఉన్నాడని తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు గుర్తుతెలియని మగ మనిషి గత వారం రోజుల నుండి గూడూరు గ్రామ పరిసరాలలో బిక్షాటన చేస్తూ తిరుగుచు%శీ%దేవాడని తెలిసినదన్నారు. మగ వ్యక్తి ఇప్పటివరకు ఎవరు గుర్తించనందున, శవాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురిలో భద్రాపర్చామన్నారు. గూడూరు గ్రామపంచాయితీ కార్యదర్శి వారి ఫిర్యాదు పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గుర్తించిన వారు 8712670189, 8712670151 నంబర్లకు తెలపాలన్నారు.

## గ్రీవెన్స్ డేకు అధికారులు ఉన్న ఫిర్యాదుదారులు లేరు




**గరిడేపల్లి నవభూమి :**గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయం సోమవారం 11 గంటలకు గ్రీవెన్స్ డే ఏర్పాటు కాగా మండల అధికారులు అన్ని శాఖల నుండి హాజరయ్యారు కానీ ఫిర్యాదుదారులు ఆర్జీ లు పెట్టుకోవడానికి తక్కువ సంఖ్యలో వచ్చారు. సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి పెద్ద మండలం ఐన సమస్యలు లేవా ఉంటే అధిక సంఖ్యలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డే ను ఎందుకు ఉపయోగించు కోక పోవడం, గ్రీవెన్స్ డే ఏర్పాటుపై అవగాహన లోపం వల్ల పలు గ్రామాలలో తెలియకపోవడం మే దీనిపై వివరణ కోరగా తాసిల్దార్ మాట్లాడుతూ గ్రీవెన్స్ డే కి ఫిర్యాదుదారులు ఆర్జీలు పెట్టుకోవడానికి అందరూ తమ సమస్యలపై ప్రతి సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో తమ అర్జీలను ఇవ్వాలని కోరారు. మీడియా మిత్రులు గ్రీవెన్స్ డే పై వార్తలు ద్వారా అందరికీ తెలియపరచాలని ఆమె కోరారు

## ఘనంగా మద్దెలమ్మ దేవి బోనాల మహెూత్సవం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 11:**పురపాలక కేంద్రంలోని పద్మశాలీల ఆరాధ్య దైవమైన మద్యలమ్మ దేవి బోనాల మహెూత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో బోనాల మహెూత్సవ కార్యక్రమం సందర్భంగా ఉదయం నుండే అమ్మవారికి సర్వాభిషేక కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులంతా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించగా, అనంతరం సాయంత్రం వేళ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు ప్రత్యేక బండి పైన మగ్గం ఏర్పాటు చేసి దానిపై ఊరేగింపులో మగ్గం నేర్చుకుంటూ వారికి చీరను సమర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోతరాజుల విన్యాసాలు యువకుల నృత్యాలు డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకుల తడక వెంకటేశం, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారతలవ కుమార్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆడపు అరవింద్, ప్రధాన కార్యదర్శి కర్నాటి గణేష్, నాయకులు సూరపల్లి రమేష్, %శ్రీ% అంకంమురళి, బాల నరసింహ,ఆలయ ఉపాధ్యక్షులు చింతకింది దామోదర్, ప్రధాన కార్యదర్శికడివేలురామేశ్వర్, పాల్గొన్నారు.



### అసైన్డ్ భూముల్లోంచి

# ఫామ్ హౌస్‌కు 60 ఫీట్ల దారి

- దారి కోసం 13 ఎకరాల అసైన్డ్ కొనుగోలు
- ఓ ప్రముఖ మంత్రి బంధువులంటూ ప్రచారం
- బడాబాబుల అధీనంలో పేదల భూములు
- పి ఓ టి యాక్ట్ కు తూట్లు అసైన్డ్ కొనుగోలు
- వందల ఎకరాల అసైన్డ్ అసైన్డ్ భూమి హాం ఫట్



**చేవెళ్ల, ఆగస్టు11, నవభూమి :**భూమిలేని నిరుపేదల బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇచ్చేది అసైన్డ్ భూమి. ఇందులో వ్యవసాయం చేసుకొని ఆ కుటుంబం జీవనం సాగించేందుకు అన్ని విధాల హక్కులు ఉంటాయి. అనుభవించి ఫలాలు పొందడం తప్ప వాటిని విక్రయించే అధికారం సదరు రైతుకు ఉండదని రెవెన్యూలోని అసైన్డ్ చట్టం స్పష్టంచేస్తున్నది. దీన్ని ఉల్లంఘిస్తే అసలుకే మోసం వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నా అసైన్డ్ భూముల అమ్మకాలు ఆగడం లేదు. తాత్కాలిక ప్రయోజనాల కోసం తమ అసైన్డ్ భూములను ఇతరులకు అప్పగిస్తే.. దాన్ని సాకుగా చూపి పీవోటీ కింద నేరుగా స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి, రెవెన్యూ అధికారులకు ఉన్నప్పటికీ లీజ్ పేరిట నోటరీ ద్వారా యతేచ్ఛగా అసైన్డ్ క్రయ విక్రయాలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని కమెట్ట రెవెన్యూ సర్వేనెంబర్ 217 లో సుమారు 13 ఎకరాల అసైన్డ్ భూమి ఫామ్ హౌస్ దారి కోసం కొనుగోలు చేసినట్టు వెల్లడయ్యింది. పక్కనే ఊరేళ్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని, 193, 194, 195, లలోని పట్టా భూముల్లో నిర్మిస్తున్న ఫామ్ హౌస్ లకు %ళి%60 ఫీట్ల దారి %రి% కోసం ఈ సర్వే నెంబర్ లో 217 అసైన్డ్ భూములను కొనుగోలు చేశారని స్థానికుల నుండి ప్రచారం సాగుతుంది. కొన్ని ఏళ్లనుండి అసైన్ దారులు వారికిచ్చిన భూముల్లో సాగులోలేకపోవడం, ఈ అసైన్డ్ భూముల్లో ఫామ్ హౌస్ నిర్మాణాల కోసం జోరుగా మొరం తవ్వకాలతో ఏర్పడిన భారీ గుంటలు ఇందుకు నిదర్శనం. ఈ భూములపై రైతులు అనుభవించి ఫలాలు పొందడం తప్ప విక్రయించే అధికారం లేనప్పటికి యతేచ్ఛగా విక్రయిస్తున్నారు. అంతా బడా నేతల బడాయి చేతలు ఈ అసైన్డ్ భూముల కొనుగోలు, ఆక్రమణలో రాజకీయాపార్టీలకు చెందిన పలువురు ప్రముఖుల పేర్లు వినపడటం గమనార్హం. మరో చోట బాబు ఆ ఫామ్ హౌస్ ఎవ్వరిదనుకుంటున్నావ్..ఆ భూములు కొన్నది అధికార పార్టీకి చెందిన ఓ మంత్రికి కావాల్సిన బంధువులు అంటు పలానామంత్రి పేరు చెప్పుకుంటున్న వైనం. పైగా అసైన్డ్ నుండి ఫామ్ హౌస్ కు రోడ్డుకు కలెక్టర్ నుండి అనుమతులు ఉన్నాయని చెప్పడం విడ్డురం. ప్రముఖులతో కాస్తో కూస్తో పరిచయం ఉన్నవారు కూడా వారి పేర్లు చెప్పుకుని వారిని వారు కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతా లీజ్ పేరిట నోటరీ కొనుగోలు భూమిలేని నిరుపేదల బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇచ్చేది అసైన్డ్ భూమి. ఇందులో వ్యవసాయం చేసుకొని ఆ కుటుంబం జీవనం సాగించేందుకు అన్ని విధాల హక్కులు ఉంటాయి. అనుభవించి ఫలాలు పొందడం తప్ప వాటిని విక్రయించే అధికారం సదరు రైతుకు ఉండదని తెలిసి లీజ్ పేరిట నోటరీ విక్రయాలు జరుపుతున్నారు. అమ్మడనడానికి సాక్షం ఉండదు, కాని ఆధీనం లో మాత్రం ప్రైవేట్ వ్యక్తులు ఉంటున్నారు. మండలంలో వందల ఎకరాల అసైన్డ్ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి మారాయి. రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ఆక్రమణకు గురైనా అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు లేని ఫామ్ హౌస్ అక్రమ నిర్మాణాలు చేవెళ్ల మండలపరిధిలో పలు గ్రామాల పరిదిల్లో బిల్డింగ్ నిర్మాణాలకు అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దర్జాగా ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు కొందరు రియల్ పొలిటికల్ బాబులు. మాకెవ్వరు అడ్డు అంతా మాఇష్టం అన్న తీరుతో బరితెగించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అనుమతుల ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి అక్రమ నిర్మాణాలతో భారీగా గండి కొడుతున్నారు. మండల రెవెన్యూ అధికారులు చెర్యలు చేపట్టి అక్రమనిర్మాణాలకూ అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యమాలతోనే ఆదివాసుల హక్కులు సాధ్యం

- ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య
- తెలంగాణ ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్
- జిల్లా కేంద్రంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**భూపాలపల్లి,ఆగస్టు 11 నవభూమి ప్రతినిధి:** ఉద్యమాలతోనే ఆదివాసుల హక్కులను సాధ్యం చేసుకోవచ్చని భూపాలపల్లి జిల్లా ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు పీక కిరణ్ అన్నాడు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతాలరాజు భవన్ లో సోమవారం రోజున ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సింగరేణి కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర గట్టయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామెరా గట్టయ్య మాట్లాడుతూ సామ్రాజ్య వాదులకు,బహుళ జాతి కంపెనీ లకు, కార్పొరేట్ సంస్థలకు మధ్య భారతంలో అపార మైన ఖనిజ సంపదను దోచి పెట్టడం కోసం కేంద్రం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం అడవిలో ఉన్న ఆదవాసీలను అంతం చేస్తూ,హింస,నిర్బంధం కొనసాగిస్తున్నదని అన్నారు. బస్తర్ ప్రాంతంలో 250 పోలీస్ క్యాంపులు ఏర్పాటు చేసి ఎనిమిది లక్షల పారా మిలిటరీ పోలీస్ బలగాలతో నిత్యం కూంబింగ్ లు చేపడుతూ బూటకపు ఎన్ కౌంటర్ లతో ఆదివాసీలను చంపి వేస్తున్నారని మండి పడ్డారు. 13 నెలల కాలంలోనే 600 మంది ఆదివాసీలను ప్రభుత్వం పొట్టన పట్టుకున్నదని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ మానవ హింసను నివారించుటకు ఆదివాసీలు జీవించే హక్కుల కోసం దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష పౌరులు,మేధావులు ప్రజాతంత్ర దేశ భక్తులు



ఆదివాసీలకు మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, మానవ హక్కుల వేదిక జిల్లా ఇంచార్జి కర్ణాటక సమ్మయ్య,విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు రాదండి దేవేందర్,యుఐఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు,తుడుందెబ్బ మహిళానాయకురాలు కాలినేని రాజమణి,ఏఐఎఫ్టియు రాష్ట్రనాయకుడు చంద్రగిరి శంకర్,సంఘీభావ వేదిక జిల్లా అధ్యక్షుడు అయిత బాపు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జోగుల సమ్మయ్య,కార్మిక నాయకుడు దాసరి రమేష్,రైతు సంఘం నాయకుడు మాదరి ప్రవీణ్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు బీమండి సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

### నులి పురుగుల నివారణతో

# పిల్లలకు మెరుగైన ఆరోగ్యం

- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- ఘనంగా జాతీయ నులి పురుగుల దినోత్సవం

**కాటారం,ఆగస్టు 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అంగన్వాడి కేంద్రాల లో,ప్రభుత్వ పాఠశాలలలో,ట్రైబల్ వెల్ఫేర్ బాలుర, బాలికల పాఠశాలలలో,కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో,జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక ఆద్వర్యం లో 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు నులి పురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్.మౌనిక మాట్లాడుతూ పిల్లలకు కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే రక్త హీనత ఉంటుందని,పౌష్టిక ఆహార లోపం,కడుపు నొప్పి, వికారం,వాంతులు,విరోచనాలు ఎప్పుడూ బలహీనతగా ఉంటారని తెలియజేసారు. ఆకలి లేక పోవడం,బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటాయని,ఈ లక్షణాలు గనుక పిల్లలకు ఏర్పడితే ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని,ఈ మాత్రలతో నులి పురుగులను నిర్మూలన చేయొచ్చని పేర్కొన్నారు. నులి పురుగుల నివారణ వలన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని,శక్తిని పెంచడం,మెరుగైన రక్త హీనత ఉంటుందని తెలిపారు. మనమంతా కలిసి నులి పురుగులు లేని సమాజాన్ని సృష్టిద్ధాం అని పిలుపునిచ్చారు. ఈ నులి పురుగుల ఎలా వ్యాప్తి చెందుతాయంటే ఇన్ఫెక్షన్ సోకిన పిల్లల మలంలో పురుగులు గుడ్లు పెట్టీ,ఆ గుడ్లు మట్టితో కలిసి పెరుగుతాయని, దీనితో ఇన్ఫెక్షన్ లేని పిల్లలకు కూడా వ్యాపిస్తాయి అవగాహన కల్పించారు. కాబట్టి 19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారికి తప్పకుండా నులి పురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక,హెల్త్ సూపర్ వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,మహిళా హెల్త్ అసిస్టెంట్ లు సీఎచ్ సరోజన,మనోరమ,కుమ్మరి రజిత,నాగరాణి, రజనీ,శ్యామల,విజయలక్ష్మి,ఆశా కార్యకర్తలు పద్మ,రమ,లత,ఉపాధ్యాయులు, పాఠశాలల సిబ్బంది,అంగన్వాడి టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.







## బాలికలు, మహిళల భద్రతే షీ టీం లక్ష్యం




**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 11:-** బాలికలు, మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని మిర్యాలగూడ షీ టీం ఏఎస్ఐ తబితరాణి అన్నారు. సోమవారం స్థానిక ఎస్ఆర్ డిజి పాఠశాలలో షీటీం కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు, మహిళల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఆపదలో ఉన్న మహిళలు, యువతులు, బాలికలు ఆపత్కాలంలో షీ టీం నుండి ఎలాంటి సహాయం పొందవచ్చో, ఫిర్యాదు ఎలా చేయవచ్చో, సైబర్ వేధింపులు ఎటాక్ లు, నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆకతాయిల వేధింపులపై ఎలా స్పందించాలి, షీ టీం సహకారం, బాల్య వివాహాల నియంత్రణ, సోషల్ మీడియా 100, 1930 తదితర టోల్ ఫ్రీ ల వినియోగం, సహాయంపై వివరించారు. అత్యవసర సమయాలలో బాధిత మహిళలు 8712670235 ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇంచార్జి స్నేహలత, ప్రిన్సిపాల్ జానీ, ఉపాధ్యాయులు, 9, 10తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ ర్యాలీ మానవహారం మరియు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

వైద్యాధికారి డాక్టర్ రాజేష్



**పెన్‌పహాడ్ ప్రతినిధి ఆగస్టు 11 (నవభూమి)** జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా పెన్ పహాడ్ మండల కేంద్రంలో ర్యాలి నిర్వహించి,మండల పరిధిలోని,1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండ ల్ 400 %ఎస్త్ర% మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ యందు పాల్గొని మాత్రలు పంపిణీ చేశారు. డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తీ గత, పరిసరాల పరిశుభ్రత, మల విసర్జన వెళ్లి వచ్చిన తరువాత, భోజనం చేసే సమయంలో చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని,మట్టిలో ఆటలు ఆడేటప్పుడు కాళ్ళకు చెప్పులు ధరించాలని, శుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల బారిన పడినట్లైతే రక్త హీనత బారినపడి తరుచుగా అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. ఈ ఆల్బెండ జోల్ 400 మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1 నుండి 2 సంవత్సరాల సగం మాత్ర,2 నుండి 19 సంవత్సరాల పిల్లలు పూర్తి మాత్రలు తిసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ధరావత్ లాలూనాయక్,మండల అభివృద్ధి అధికారి జానయ్య మండల విద్యాధికారి రవి సామాజిక అరోగ్య అధికారి అనంతలక్ష్మి, హెడ్ మాస్టర్ కృష్ణప్రసాద్,ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న , హెల్త్ సూపర్వైజర్లు వెంకయ్య పూలమ్మ హెల్త్ అసిస్టెంట్లు వీరమ్మ వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఏపూర్‌లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ





**పెన్‌పహాడ్ ప్రతినిధి ఆగస్టు 11 (నవభూమి):** ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలోని ఏపూరు గ్రామంలో సోమవారం అంగరంగ వైభవోపేతంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపూరు గ్రామంలోని ముత్యాలమ్మ తల్లికి ఎస్సీ కాలనీవాసులు పడమటి గూడెం తూర్పు గూడెం బీసీ కాలనీ వాసులు భారీ ఎత్తున పాల్గొని అమ్మవారికి వారి యొక్క మొక్కులు చెల్లించుకున్నారు ముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల పండుగ వేడుకకు చిన్నలు పెద్దలు మరియు గ్రామ యువకులు , భారీ ఎత్తున పాల్గొని ఆ తల్లి యొక్క ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల నిర్వాహకులు, పూజారులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవాలయల్లో చిన్నారులు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆ దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు సందడి చేసి చిన్నలు పెద్దలు భారీ ఎత్తున పాల్గొని మరియు సెల్ఫీలు దిగి సందడి చేశారు.

నవభూమి
www.navabhoomi.in




## భీమారం సూర్యాపేట రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలి

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 12:**-భీమవరం సూర్యాపేట రోడ్డును గాలికి వదిలేసిన ప్రజాప్రతినిధులు అధికారులు ఈ రోడ్డు సమస్యను పట్టించుకోకపోతే ప్రజా పోరాటాలు తప్పవని సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. సిపిఎం నేతలు సోమవారం రోడ్డు పరిశీలన అనంతరం ఆయన మాట్లాడుతూ15 సంవత్సరాలు కావస్తున్న రోడ్డు పూర్తి కాకుండా పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షాలు వచ్చి ప్రజలు నడవలేని పరిస్థితిలో బస్సులు తిరగలేని పరిస్థితిలో భీమవరం సూర్యాపేట రోడ్డు పరిస్థితి ఘోరంగా ఉన్నదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ రోడ్డు పూర్తి కాకముందే ఈ కాంట్రాక్టర్ మరో ఏరియా%శ్రీశీ% రోడ్డు బట్టి అవి కూడా చేయకుండా గాలికి వదిలేస్తా వున్నాడు కాంట్రాక్టర్ పై చట్టపర చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి వేములపల్లి అడ్డరోడ్డు నుండి భీమారం బ్రిడ్జ్ వరకు రోడ్డు మరమత్తులు తక్షణమే చేయాలని వారు కోరారు. లేనిఎడల అధికారులు గాని ప్రజాప్రతిని గాని ఈ రోడ్డున తిరగనియ్యమని ఆయన హెచ్చరించారు. ప్రజల బాధలు పట్టించుకోలేని ప్రజాప్రతినిధులు, అధికారులు అవసరమా అని ఆయన అన్నారు. సమస్యను ఈ నెల 14కల్లా పరిష్కరించకపోతే 17న మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడ్తామని శశిధర్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో లింగయ్య, వెంకటరమణ, శ్రీహరి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని తహసిల్దార్ బి. కవిత గారు జడ్.పి.హెచ్.ఎస్ గరిడేపల్లి నందు ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి నరేష్ మాట్లాడుతూ ఈరోజు 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్ర లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . ఈ మాత్రల వలన పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించవచ్చు అన్నారు . మరియు పిల్లల్లో రక్తహీనతను ,అలసట ను నివారించవచ్చు అన్నారు.ఈ మాత్రలను అంగన్వాడి సెంటర్లలో, పాఠశాలల్లో మరియు ప్రైవేటు పాఠశాలల్లో కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 2418 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో సరోజ ఎం.ఈ.ఓ చత్రు నాయక్ గారు ,ఎంపీ ఓ ఇబ్రహీం , హెల్త్ సూపర్వైజర్స్ ఎన్ అంజయ్య గౌడ్, వెంకటరమణ, ఏపిఎంసురేష్ ఏఎన్ఎం లు కవిత, అంజలి ఆశా కార్యకర్తలు ఉమా, సైదమ్మ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమ్ముగూడెం విద్యార్థులకు ఏకరూప టీషర్టుల పంపిణీ

### తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో






**మహబూబాబాద్‌టౌన్ ఆగస్టు 11, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కొమ్ముగూడెంలో ఏకరూప టీషర్టుల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. తెలుగు సమితి ఆఫ్ నెబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 50 మంది విద్యార్థులకు బుధ, శనివారాల్లో ధరించడానికి అనువైన ఏకరూప టీషర్టులు అందజేశారు.సభాధ్యక్షులు డి.శివలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల పట్ల స్ఫూర్తి ఫౌండేషన్ చూపిస్తున్న ఔదార్యం అభినందనీయమని తెలిపారు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలనీ, పేద, నిరుపేద విద్యార్థులకు సహకారం అందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు సమానంగా ప్రభుత్వ పాఠశాలలు కూడా ఉండేలా విద్యార్థులకు ఏకరూప టీషర్టులు అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, సభ్యులు రామసహాయం రాధిక, ఉపాధ్యాయులు సోమ రవి, బి.సంధ్య, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సభ్యులు వీరిశెట్టి వినోద్, నగేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మహిళామణులు

### మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

**బాలానగర్ నవభూమి ప్రతినిధి:** రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని బాలానగర్ మండలానికి చెందిన పలువురు మహిళలు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సోమవారం బాల్నగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించిన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేతికి రాఖీలు కట్టి సోదర భావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా బాలానగర్ మండలం శేరిగూడ గ్రామానికి చెందిన షేక్ షాజహాన్ బేగం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి రాఖీ కట్టి మతసామరాస్యాన్ని చాటారు. ఆడపడుచులు అందరికీ ఎమ్మెల్యే ఒక అన్నగా అండగా నిలుస్తున్నారని పలువురు మహిళలు ప్రశంసించారు. ఈ సందర్భంగా రాఖీ కట్టిన మహిళా మణులు అందరికీ ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



### జే చొక్కారావు దేవాదుల ప్రాజెక్ట్ సమీక్షకు

# హాజరైన కడియం శ్రీహరి

◆ మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి




**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(11):** ములుగు జిల్లా తుపాకుల గూడెం వద్ద దేవాదుల పంపు హౌస్ వద్ద రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జే. చొక్కారావు దేవాదుల ప్రాజెక్ట్ సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క, మహబూబా బాద్ ఎంపీ బలరాం నాయక్లతో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు దొంతి మాధవ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కేఆర్. నాగరాజు, మురళి నాయక్, స్పెషల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్లు పాల్గొన్నారు.ఈసమా వేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ,దేవాదుల ప్రాజెక్ట్ పై ప్రత్యేక దృష్టి పెడుతున్న నీటి పారుదల శాఖ మంత్రికి ప్రత్యేక



ధన్యవాదాలు తెలుపు తున్నామని అన్నారు.దేవాదుల ప్రాజెక్ట్ కింద ఆయకట్టు గణనీయంగా పెరిగిందని పెరిగిన ఆయకట్టుకు సరిపడా నీటి కేటాయింపులు లేవన్నారు.ప్రస్తుతం దేవాదులకు38టిఎంసిల కేటాయింపులున్నాయని దానిని 80 నుండి 100 టిఎంసీలకు పెంచాలన్నారు.వీలైనంత తొందరలో సీడబ్ల్యూసీతో చర్చించి నీటి కేటాయింపులు పెంచే ప్రయత్నం చేయాలన్నారు.దీనిని అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని నీటి కేటాయింపులు పెంచాలని, నీటి ని ఎత్తి పోయడానికి వాడుతున్నమోటార్లుపాతపడడం వల్ల తరచూ సమస్యలు ఎదురవు తున్నాయన్నారు.మోటర్ల సమస్యల వల్ల పూర్తి స్థాయిలో నీటిని పంపుచేయలేకపోతున్నాం అన్నారు.పంపుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దశల వారీగా పంపుల నిర్వహణ మరమ్మత్తులు చేపట్టాలన్నారు.3వదశలోని ప్యాకేజీ 6 పనులను వెంటనేపూర్తి చేయాలని,ప్యాకేజీ 6కింద స్టేషన్ఘనపూర్, వర్ధన్నపేట, పాలకుర్తి, తుంగతుర్తి నియోజక వర్గాలలో78వేల ఎకరాలకు సాగు నీరు అందించాల్సి ఉందన్నారు.కావున 3వ దశలోని ప్యాకేజి ఆరు పనులను పనులను వెంటనే పూర్తి చేయాలని,భూసేకరణ సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి మాట్లాడుతూ,దేవాదుల ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతలో తీసుకుందని తెలిపారు. వీలైనంత తొందరలో దేవాదుల ప్రాజెక్ట్ భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేస్తామని, భూ సేకరణపై జిల్లా కలెక్టర్లు వెంటనే పూర్తిస్థాయి నివేదిక తయారుచేసిప్రభుత్వానికి పంపించాలని ఆదేశించారు. భూ సేకరణలో న్యాయ పరమైన సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.దేవాదుల పనులలో జాప్యం జరగడానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు.ఈకార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అప్పుల్లో కూరుకున్న రాష్ట్రాన్ని

# సంక్షేమం వైపు నడిపిస్తున్నాం

◆ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం,రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం ◆ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

◆ కాటారం మండల కేంద్రంలో ఐదు మండలాల లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

**కాటారం, ఆగస్టు 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బి ఎల్ ఎం గార్డెన్ లో సోమవారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..పేద వాడి కి కడుపు నిండా నాలుగు ముద్దలు తినాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని,గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలం పాటు పేద కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని,మన ప్రభుత్వం మార్పు కోరుత వున్నది అని అన్నారు.అందుకే కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం అని పేర్కొన్నారు.రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,గత ప్రభుత్వంలో బిల్లు కట్టక పోతే కనెక్షన్ కట్ చేసే వారని,పేద కుటుంబానికి ఇబ్బంది జరగ కూడదని ప్రభుత్వం ఏర్పాటు కాగానే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అని అన్నారు.గృహ జ్యోతి పథకం కింద 52 వేల కుటుంబాలకు 26 కోట్లు రూపాయలు ఈ జిల్లా లో ఖర్చు చేశామని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం అని,ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టి అందిస్తా ఉన్నం అని పేర్కొన్నారు.విడతల వారిగా పూర్తి చేస్తామన్నాడు.రైతు భరోసా పథకం కింద 9 రోజులలో 9 వేల కోట్లు రైతుల అకౌంట్ లలో వేశామని,రెండు లక్షల రూపాయల వ్యవసాయ రుణం మాఫీ చేశామని 75 వేలు కోట్ల రూపాయలు రైతు సంక్షేమ నికి ఖర్చు చేశాం అని అన్నారు.గత ప్రభుత్వం అప్పులు చేసిన రాష్ట్రాన్ని సంక్షేమ వైపు నడిపిస్తున్నాం అని,ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం,రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళతాం అన్నారు.విద్యా వ్యవస్థను సైతం బలోపేతం చేస్తూ ఈ ప్రాంత విద్యార్థులకు 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు





నిర్మించ బోతున్నామని,దేశ స్థాయిలో ఘన కీర్తి కలిగించిన ప్రయత్నం సరస్వతి పుష్కరాలు నిర్వహించాం అన్నారు.ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉండాలని,మా నాన్న గారు శ్రీపాద రావు గారి ఆశయ సాధన కు కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ ప్రాంత మహిళ లకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మేం పని చేస్తున్నాం అన్నారు.రేషన్ డీలర్లు ఒక్క కేజీ కూడా తూకంలో తక్కువ కాకుండా పంపిణీ చేయాలని, ప్రజల మన్ననలు పొందాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నాడు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు,అన్ని శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, నూతన్ రేషన్ కార్డులు మంజూరు అయిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కారించండి

**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(11)** ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్క రించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రీవెన్సే సందర్భంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్తో కలిసి ప్రజల వద్ద నుండి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు.అందులోఈవిధంగా ఉన్నాయనివివరించారు.చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన ఎడ్ల రజిత దరఖాస్తు అందిస్తూ ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని కోరింది.ఇదే విధంగా జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన కె.గీతాంజలి దరఖాస్తు అందిస్తూ 10 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివాసము%శీ%టున్నామని ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలనివిజ్ఞప్తిచేశారు.జనగామ మండలం పెద్దపహాడ్కు చెందిన మోకు అనూష తమకు వారసత్వంగా సంక్రమించిన భూమిని చట్ట ప్రకారం కూతురు మోకు అక్షరకు చెందేలా చర్యలు తీసుకోవాలనికోరారు.బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట రెవెన్యూ పరిధిలో176,178,177లో రెండు ఎకరాల 27 కుంటల భూమిని ఈరు కొమురయ్య కుమారులైన మల్లయ్య, కనకయ్యలకు పంచి ఇవ్వాలని కోరారు.పాలకుర్తి మండలం గూడూరు పంచాయతీ మొరుసుగడ్డ తండాకు చెందిన బాణోత్ లింగ్యదరఖాస్తుఅందిస్తూ తనకు 4గురు కుమారులు ఉండగా అందులో ఇద్దరు కుమారులు వెంకన్న, శ్రీనివాస్లు మోసంచేసి 9ఎకరాల 30 కుంటల భూమిని వారి పేరున పట్టాను చేయుంచుకున్నారని,అట్టి భూమి తన పేరుకు మార్చాలని విజ్ఞప్తి చేశారు.గ్రీవెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి తప్పని సరిగా చర్యలు తీసుకుంటా మన్నారు.అనంతరం ఒక చిన్నారి కలెక్టర్కు రాఖీకట్టడంతోఆచిన్నారి అభిమానానికి కలెక్టర్ మురిసి పోయారు.చివరగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలు పచ్చళ్లను, షాంపూలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ప్రజావాణికి వచ్చే నిరుపేదలకు తగ్గట్టుగా నాణ్యమైన ఉత్పత్తులు, ధరలు ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,ఆర్డిఓ గోపిరామ్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, వివిధశాఖలకుచెందినజిల్లాస్థాయి అధికారులు సిబ్బందిపాల్గొన్నారు.



## నులి పురుగుల నివారణకు ‘ఆల్బెండజోల్ ‘ మాత్రలు

### దంతలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరివెద్ది సత్యం



**కాటారం,ఆగస్టు 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినపల్లి గ్రామ పంచాయతీ లోని దంతలపల్లి మండల పరిషత్ పాఠశాలలో సోమవారం రోజున 19 సంవత్సరాల వయస్సు వరకు గల విద్యార్థులకు నులి పురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమం వైద్య ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం సుజాత, మంతెన రాజేశ్వరి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరివేద్ది సత్యం మాట్లాడుతూ నులి పురుగుల ను నివారిస్తేనే చిన్న పిల్లల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని,అందుకే చిన్నారులు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని తెలియ జేసారు.అల్బెండజోల్ మాత్రల తోనే నులి పురుగుల నివారణ సాధ్యమని,19 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలు ప్రతీ ఒక్కరూ ఈ మాత్రలను వాడాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం ముక్తవరం సుజాత,మంతెన రాజేశ్వరి,పాఠశాల హెడ్ మాస్టర్ నరివేద్ది సత్యం, ఉపాధ్యాయురాలు పున్నం సౌమ్య,అంగన్వాడి టీచర్ కల్యాణి,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి




**పాలకుర్తి నవభూమి ఆగస్టు 11:** జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి,ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం పేద ప్రజల గృహ స్వప్నాన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు.లబ్ధిదారులు తమకు అందిన పట్టాలను సద్వినియోగం చేసుకోవాలని, త్వరలో గృహనిర్మాణానికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించబడతాయని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ గృహ కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దరావత్ రాజేష్ నాయక్,అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీపాద చిల్డ్రన్ పార్క్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,ఆగస్టు 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో సోమవారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు 36 లక్షల వ్యయంతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్ మరియు ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు.అలాగే కాటారం మండలం లోని ధర్మసాగర్,రేగులగూడెం,నస్తూరుపల్లి,అంకుశాపూర్ ,మద్దులపల్లి గ్రామ పంచాయతీల నూతన భవనాల నిర్మాణం కొరకు,చిదినపల్లి,గుండ్రాత్ పెల్లి,రేగులగూడెం, దామెరకుంట,ఓడిపిలవంచ, బూడిదపల్లి, ఇబ్రహీంపల్లి గ్రామాల్లో అంగన్వాడి నూతన భవనాల నిర్మాణానికి,అలాగే కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో మరమ్మతుల కొరకు 27 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వం అని అన్నారు. మా ప్రభుత్వం మాటలు చెప్పడం కాదు అభివృద్ధి పనులు చేసి నిరూపిస్తాం అని పేర్కొన్నాడు.గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో చేయని పనులు మా ప్రభుత్వం 18 నెలల లోని చేసి చూపెట్టింది అని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజల ఆశీర్వాదాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in

హైదరాబాద్
మంగళవారం
12 ఆగస్టు,2025

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో నగరసభ

**చేవెళ్ల, ఆగస్టు 11, నవభూమి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో నగరసభ నిర్వహించడం జరిగింది. నూతన నగర కార్యవర్గం నగర కార్యదర్శి కుర్వ మహిపాల్ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి శంషాబాద్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత, సిద్ధాంతాలతొ జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949జూలై 9న ఏర్పడి 75సంవత్సరాల కాలంగా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నదని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశంలో విద్యారంగ సమస్యలు పరిష్కారమే కాకుండా దీక్ష భక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థి సంఘం గా నిలిచిందని అన్నారు.నూతన కమిటీ కార్యవర్గం :నగర అధ్యక్షులుగా శివకుమార్ నగర కార్యదర్శిగా హారిక, ఉపాధ్యక్షులుగా హర్షిత ,అనిల్, హరికృష్ణ ,మహేశ్వరి, సంయుక్త కార్యదర్శులుగా శిరీష, వివేకానంద ఆకాష్ ,ప్రశాంత్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్గా జైపాల్ ,మణిచందన్ లిఎస్ఎఫ్ ఎస్ కన్వీనర్లి మల్లేష్, వెంకటేష్ ,అక్షయ బాలికల కన్వీనర్ గా పావని, ప్రవళిక, ఎగ్జిక్యూటివ్ నెంబర్ లుగా సందీప్, నాజర్, అక్షిత ల,శ్రావణి, లావణ్య, లతో నూతన కమిటీ కార్యవర్గం ఏర్పాటు అయ్యింది.



# ప్రార్థించే పెదాల కన్నా సాయం చేసే చేతులు మిన్న

### అని నిరూపించిన విస్నూర్ యువకుడు బాలగాని మహేష్ గౌడ్



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 11:** సాయం చేయాలన్న తపన ఉండాలే గాని ఆ కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవచ్చని నిరూపించిన ఒకే ఒక్కడు!జనగామ జిల్లా పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామం ఒక కుటుంబ యజమాని మరణించడంతో,ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న కుటుంబానికి బాసటగా,తన వంతు సాయంగా సోషల్ మీడియా వేదికగా చేసుకొని బాధిత కుటుంబ స్థితిగతులను గ్రామస్తులకు మిత్రులకు తెలియజేసి విరాళాలు అందించాల్సిందిగా అభ్యర్థించారు. పెద్ద మనసు చేసుకున్న గ్రామస్తులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా 31,500 రూపాయలు దాతల సహాయంతో విస్నూర్ గౌడ సంఘం అధ్యక్షులు బాలగాని సత్తయ్య గౌడ్, గౌడ సంఘ నాయకుల తో కలసి సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈసందర్భంగా బాలగాని మహేష్ గౌడ్ చేసిన ఈ కృషికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# జన్మదిన సందర్భంగా అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం,పండ్లు పంపిణీ చేసిన పుస్కూరి

### పాలకుర్తి తాజా మాజీ జెడ్పిటిసి,జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 11:**జనగామ జిల్లా తాజా మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు తన జన్మదిన సందర్భంగా,జఫర్ గడ్ మండలం సాగరం గ్రామంలోని అనాధ పిల్లల కోసం గాదె ఇన్నయ్య స్థాపించిన మన ఇల్లు అనాధ ఆశ్రమంలో ఉన్న పిల్లలకి సోమవారం ఆర్థిక సహాయం అందించి,పండ్లు పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా పుస్కూరి శ్రీనివాస్ రావు చిన్నారులతో మాట్లాడుతూ...మీకు ఎప్పుడైనా ఏ సమయంలోనైనా ఏ అవసరాలు ఉన్న నేనున్నా అని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా పిల్లలు ప్రత్యేక కృతజ్ఞతలు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమం సిబ్బంది, విద్యార్థులు, పాలకుర్తి మండల బీఆర్ఎస్ సంయుక్త కార్యదర్శి దొంతమల్ల గణేష్, మండల బీఆర్ఎస్ యువజన నాయకులు లకావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ

### వరంగల్ ఎంపి డాక్టర్, కడియం కావ్య




**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(11)** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఎన్నికల సంఘం (ఈసీఐ) కార్యాలయం వైపు చేపట్టిన నిరసన ర్యాలీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పార్లమెంట్ ముఖ ద్వారం నుంచి కాంగ్రెస్, విపక్ష ఎంపీలు నిరసన ర్యాలీ చేపట్టారు బిహార్లోఓటర్లజాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా2024 లోక్సభ ఎన్నికల సమయంలో ఓటింగ్ మోసం జరిగిందని ఆరోపిస్తూ ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు. గత లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ ఎంపీ నినాదాలు చేశారు.

# ఆప్యాయత అనురాగాలకు రక్షాబంధన్ ప్రతీక

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(11):ఆప్యాయత అనురాగాలకు రక్షబంధన్ ప్రతికని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కొనియాడారు.అండ తోడునీడగా ఉంటాననే ధైర్యాన్ని సంకల్ప బలాన్నిచ్చే రక్షాబంధన్ కులమతాలకు భిన్నంగా మమతానురాగాలను పంచుతుందని కలెక్టర్ అన్నారు.రక్షాబంధన్ పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లోజిల్లామహిళాశిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదన్ చిన్నారులు కలెక్టర్కు రాఖీలు కట్టి స్వీట్స్ అందించారు. అదే విధంగా చిన్నారులు భవిష్యత్లో విద్యలో రాణించాలని చాక్లెట్లు పంచుతూ నోట్ పుస్తకాలు అందించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆత్మవిశ్వాసంతో మనోధైర్యంతో ఉన్నత విద్యలు అభ్యసించి నిర్ధేశించుకున్న.లక్ష్యాలను సాధించాలన్నారు.ఈకార్య క్రమంలో జిల్లామహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారిని చౌడేశ్వరి, శాఖ సిబ్బంది, బాల సదనం చిన్నారులు పాల్గొన్నారు



### ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే

# నిర్మాణాలు జరగాలి

- లబ్ధిదారులు ఆర్థిక భారాన్ని పెంచుకోవద్దు
- రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్

**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(11)** ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇంటినిర్మాణాలు జరగాలని,లబ్దిదారులు ఆర్థిక భారాన్ని పెంచుకోవద్దని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపి గౌతం సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంత మయ్యేలా చూడాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ అన్నారు.జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎండీ సోమవారం పరిశీలించారు. ముందుగా నిడిగొండ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిలబ్ధిదారులతోమాట్లాడిపలు విషయాలను అడిగి తెలుసు కున్నారు.ఇళ్లను ఎప్పుడు ప్రారంభించారని? ఇసుక, మొరం తదితర విషయాల్లో ఏమైనా సమస్యలు ఎదురవుతున్నాయా? అనిఆరాతీశారు.లబ్ధిదారులకు ఆర్థికభారం తగ్గాలంటేనిబంధనల ప్రకారమే ఇళ్లనిర్మాణాలు జరగాలనిసూచించారు.ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్లనిర్మాణాలు జరిగేలా అధికారులు చూడాలని తద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భారం తగ్గు తుందని సూచించారు.అనంతరం కలెక్టరెట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్తో కలిసి ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపైన, క్షేత్ర స్థాయిలో సమస్యలు ఏమైన ఉన్నాయా? అని ఎండీ వీపీ గౌతమ్ రివ్యూ చేసారు.ఈసంద ర్భంగా, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 5745 ఇళ్లకు మంజూరు ఇవ్వగా ఇప్పటివరకు4560 ఇల్లు గ్రౌండింగ్ అయ్యాయని1999బెస్మెంట్లెవల్ 274 రూఫ్లెవల్,166 స్లాబ్ లెవల్ వరకుఇళ్లనిర్మాణమయ్యాయని అన్నారు.ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సందర్శన చేస్తూ ఇసుక, కంకర తదితర మెటీరియల్ విషయంలో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండాతగుచర్యలుతీసుకున్న మన్నారు.అనంతరం ఎండీ మాట్లాడుతూ,హౌసింగ్ అధికారులు తహసిల్దార్,ఎంపీడీవోలతో సమన్వయం చేసుకుంటూ ఉచితంగా ఇసుక టోకెన్లు అందిస్తున్న.పురోగతిని సమీక్షించాలన్నారు కంకర ఐరన్ సిమెంటు ఇటుకలు ఇతరసామాగ్రి నిర్ణితధరలకే అందించేలామండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ ఏప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. మేస్త్రీలు కూడా





నిర్ధారిత రుసుమునుమాత్రమేతీసుకునేలా చూడాలన్నారు.క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సాంకేతికసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నా మన్నారు.లబ్ధిదారుల ఆధార్ నెంబర్కు లింక్ అయిన బ్యాంక్ ఖాతాలోకి దశల వారీగా బిల్లు మొత్తం జమవుతుందన్నారు.సిబ్బంది కొరత సమస్యను ఎండీ దృష్టికి తీసుకెళ్లగా,ప్రతీ500ఇళ్ళకి ఒక ఏఈ ఉండేలా త్వరలోనే కేటాయిస్తామన్నారు.కలెక్టరెట్ కార్యాలయానికి వచ్చిన ఎండీ ముందుగా ప్రవేశంలో ఉన్న ఫోటో గ్యాలరీని సందర్శించి జిల్లాకు సంబందించిన అన్ని రకాల సమాచారాన్ని ఫోటోల రూపంలో చక్కగా ఏర్పాటు చేసారని అభినందించారు.ఈసమావేశంలో హౌసింగ్ పీడీ మాతృ నాయక్, అన్ని మండలాల ఎంపీడీఓలు,ఏ.ఈలు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- 14వ తేదీ మధ్యాహ్నం వరకు ఏర్పాట్లు పూర్తి కావాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి

**జనగామ నవభూమి ప్రతినిధి:** ఆగస్టు15 భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోనికాన్ఫెరెన్స్ హాల్లో స్వాతంత్రదినోత్సవవేడుకల నిర్వహణపై అదనపుకలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసిపి పండరి చేతన్లతో కలిసి కలెక్టర్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా కేంద్రంలో భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ధర్మకంచ మినీ స్టేడియంలో ఘనంగా నిర్వ హించుటకు, గ్రౌండ్, డయాస్ను పోలీస్ రెవెన్యూ అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలన్నారు.వాతావరణ పరిస్థితి దృష్ట్యా వర్ష సూచనలు ఉంటే కలెక్టరెట్లో ఏర్పాట్లు చేయాలన్నారు.జనగామ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లకు ఇంచార్జిగా వ్యవహరిస్తూ, ఇన్విటేషన్ కార్డ్స్ అందరికి అందజేయాలన్నారు.వివిఐపి,విఐపి స్వతంత్ర సమర యోధులకు జిల్లా అధికారులు మీడియా, విద్యార్థులు,ప్రజలు కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాట్లు ఉండేలని ఇబ్బందులు తలేత్తకుండ చూడాలన్నారు.డయాస్ పై ప్రోటోకాల్ ప్రకారంగా కుర్చీలనుఏర్పాటుచేయాలన్నారు జెండావందనం, గార్డ్ ఆఫ్ హనర్, పోలీస్ బందోబస్తూ, పార్కింగ్ అరెంజ్మెంట్స్ తదితర ఏర్పాట్లు డీసీపికి అప్పగించారు.కలెక్టరెట్లో జెండా వందనం, విధ్యుత్ దీపాల అలంకరణ ఏవోకు, స్టేజ్ బారి కేడింగ్ ఆర్అండ్ బి ఈఈ,లకు డయాస్ ను అందంగా పూలలతో అలంకరించాలని జిల్లా ఉద్యాన వనశాఖ



అధికారినికి,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజలనుఉద్దేశించిప్రసంగించుటకు వీలుగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని సీపీఓ, డిపిఆర్ఓ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.మెడికల్టీమ్, 108 వాహనంను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓను, గ్రౌండ్ క్లీనింగ్, శానిటేషన్ చేపించాలని, తాగునీటిని అందుబాటులో పెట్టాలని, విధ్యుత్ అంతరాయ%శీ% లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ డిఈకి తెలిపారు.దేశభక్తిగీతాలపై సాంస్కృతిక కార్యక్రమాలు ఉండే విధంగాచూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లను ఏర్పాటుచేయాలన్నారు.వర్షాలను దృష్టిలో పెట్టుకొని స్టాల్లో పెట్టె ఉత్పత్తులు తడిచి నష్టపోకుండా చూసుకోవాలన్నారు.ఈసమా వేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,ఆర్డీఓ గోపిరాం,కలెక్టరెట్ ఏవోశ్రీకాంత్,మున్సిపల్కమిషనర్, వివిధశాఖలకుచెందినజిల్లాస్థాయి అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.

### అన్నదాతలు ఆదాయం పెరిగేలా

# ప్రత్యామ్నాయ వ్యవసాయంపై దృష్టి సాధించాలి



**కాటారం,ఆగస్టు 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో తనకున్న భూమిలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటించారు.అనంతరం రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయించడమే లక్ష్యంగా రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలో అధిక దిగుబడిని ఇచ్చే వరి వంగడాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్న సమయంలో అంతర్భాగంగా ఇతర పంటలను కూడా సాగు చేసుకోవడం ద్వారా రెండు రకాలుగా రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని అన్నారు.ఆయిల్ ఫామ్ పంట మూడు సంవత్సరాలలో దిగుబడి వస్తుందని తెలిపారు.ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసే రైతులకు పెద్ద ఎత్తున ఉద్యానవన శాఖ నుంచి సబ్సిడీ రాయితీలను అందిస్తున్నామని పేర్కొన్నారు.మొక్కలకు డ్రిప్ ఇరిగేషన్



పరికరాలను అందిస్తారని, మొక్క నాటిన నుంచి నాలుగేళ్ల వరకు రూ.4,200 వరకు రాయితీ ఇస్తారని అన్నారు.అన్నదాతలు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా మా యొక్క భూమిలో ఈ పంటను నాటామని అన్నదాతలు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసి ఆర్థిక అభివృద్ధిని సాధించాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# ఎరువుల దుకాణాలలో వ్యవసాయ అధికారుల తనిఖీలు

**కాటారం,జూలై 29 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గల అన్నపూర్ణ ఎరువుల దుకాణంలో వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం రోజున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కాటారం మండల కేంద్రం గారెపల్లి లో గల అన్నపూర్ణ ఎరువుల దుకాణంలో వ్యవసాయ శాఖ అధికారులు స్టాక్ రిజిస్టర్ లను,స్టాక్ బోర్డు లను పరిశీలించి,గోదాం లలో స్టాక్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను విక్రయించాలని,లేని పక్షంలో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారి హెచ్చరించాడు.ఎరువుల దుకాణాల ఎదుట తప్పనిసరిగా స్టాక్ బోర్డును,ధరల పట్టికను వినియోగ దారులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని అన్నారు.విత్తనాలు,ఎరువుల నాణ్యత లో రాజీ పడరాదని,నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏంఆర్పి కంటే అధిక ధరలకు విక్రయించరాదన్నారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణంలో యూరియా స్టాక్ పై తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మహాదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు,కాటారం మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ యువతకు ఈ-కామర్స్ శిక్షణను కేంద్రం విస్తరించాలి

### వరంగల్ ఎంపీ డాక్టర్, కడియం కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి:** గ్రామీణ యువతకు ఈ-కామర్స్ (ఆన్లైన్ వ్యాపారం) శిక్షణను మరింత విస్తరించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖను వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య కోరారు.ఇట్టి విషయంపై వరంగల్ ఎంపి లోక్సభలో ఎంపీ ప్రశ్నించారు.ఈమేరకు కేంద్ర మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. 2022-23లో వరంగల్లో 170 మంది యువతకు ఆన్లైన్ వ్యాపారం, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణలో 2025 జూలై వరకు 25 వన్ ధన్ వికాస్కేంద్రాలద్వారా 1,461మందికి శిక్షణిచ్చి గిరిజన కుటుంబాలకు ఆదాయం పెంచ మన్నారు.2025-26లో30మందికి సౌరవిద్యుత్ వ్యాపారంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.మార్కెట్ యాక్సెస్ కోసం2024ఆగస్టు13న ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్,గవర్నమెంట్ ఈమార్కెట్ ప్లేస్(జెమ్)తో ఒప్పందాలు కుదుర్చుకున్నామని పేర్కొన్నారు. అలాగే 2023 సెప్టెంబర్4న మెటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, డిజిటల్ మార్కెటింగ్ శిక్షణను బలోపేతం చేశామని తెలిపారు.కేంద్రప్రభుత్వం ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఈ-కామర్స్ శిక్షణ మరింతవిస్తరింపచేయాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు.దీంతో యువతకుస్వయం ఉపాధి అవకాశాలుకల్పించడంతో పాటు గ్రామీణ,గిరిజన యువతకు స్థిరమైన ఆదాయాన్నిఅందించడం జరుగుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

# రాహుల్,ప్రియాంక గాంధీల అక్రమ అరెస్టులను ఖండించిన ఝాన్సి యశస్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి ఆగస్టు 11:**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిలు ఖండించారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకత్వంలో ఉన్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముక్తకంఠంతో సోమవారం ఖండించారు.ఈవీఎంల టెంపరింగ్పై బహిరంగంగా మాట్లాడి, సాక్ష్యాలతో ప్రశ్నలు లేవనెత్తినందుకే అరెస్టులు జరగడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనం అని ఝాన్సియశశ్విని రెడ్డి లు విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వమే ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయడం దేశ చరిత్రలో నల్ల పుట పుటగా మిగులుతుందని ఇద్దరూ స్పష్టం చేశారు.సత్యాన్ని ఉచ్చరించిన వారిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి ద్రోహం అని అన్నారు.

# నేడు రేగులగూడెం రైతు వేదికలో రైతు నేస్తం

### కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ

**కాటారం,ఆగస్టు 11 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని రేగులగూడెం రైతు వేదిక వద్ద మంగళవారం రోజున ఉదయం 10 గంటల నుండి రైతు నేస్తం లో బాగంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ ఒక ప్రకటన లో తెలియజేసారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మొక్కజొన్న మరియు ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పిస్తూ,పలు అంశాలపై సూచనలు ఇస్తారని,కాబట్టి రైతులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్క జొన్న సాగు మరియు ప్రకృతి వ్యవసాయం విషయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలుపే మెళకువలు తెలుసుకోగలరని సూచించారు.

# కల్వకుర్తిలో త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

### 18 మంది చిన్నారుల ప్రాణాలు కాపాడిన లారీ డ్రైవర్



**కల్వకుర్తి,ఆగస్టు 11,నవ భూమిన్యూస్:**-జడ్చెర్ల-కోదాడ జాతీయ రహదారి పై కల్వకుర్తి వద్ద సోమవారం ఉదయం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది.ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల్లోకి వెళితే నాగార్జున సిమెంట్ లారీ ఎర్రమట్టి లోడుతో బళ్ళారి నుంచి హుజూర్ నగర్ వెళ్తుందన్నారు. అదే క్రమంలో కల్వకుర్తి పట్టణానికి చెందిన బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ మినీ బస్ దాదాపు 18 మంది చిన్నారులతో హైదరబాద్ చౌరస్తా నుంచి సిల్వర్ జూబ్లి క్లబ్ మూల మలుపు వద్ద క్రాస్ అవుతుందని తెలిపారు.ఈ క్రమంలోనే వేగంగా వస్తున్న లారీ,స్కూల్ బస్సును ఢీ కొట్టబోయే క్రమంలో లారీ డ్రైవర్ సమయస్ఫూర్తితోవ్యవహరించాడని తెలిపారు. దీంతో రోడ్డు డివైడర్ వైపు లారీని తప్పించడంతో బస్ సైడ్ మిర్రర్ ను తగులుకుంటూ వెళ్లిపోయిందన్నారు.దీంతో త్రుటిలో చిన్నారులకు పెను ప్రమాదం తప్పినట్లైంది.దీంతో బస్సులో ఉన్న చిన్నారులు ఆహాకారాలు చేస్తూ భయనూందోళనకు చెందారు.ఈ ఘటనకు మూలకారణం నిర్లక్ష్యంగా రోడ్డు పై నిలిపిన బొలెరో వాహనమే అని,అది లేకుంటే ఈ ప్రమాదం కూడ జరిగేది కాదని,లారీ డ్రైవర్ లారీ డ్యామేజ్ అవుతుందని తెలిసికూడా చాకచక్యంగా వ్యవహరించాడని సాక్షులు చెబుతున్నారు.ఈ ఘటనలో బస్సులోని చిన్నారులకు, ఎవరికి ఏ ప్రమాదం జరగలేదు. చిన్నారులంతా క్షేమంగా ఉండటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. చిన్నారులను కాపాడబోయిన లారీ ముందు భాగం దెబ్బతినడంతో కదలలేని స్థితిలో నడి రోడ్డు పై ఆగిపోయింది.దాని వలన ప్రమాదాలు జరిగే అవకాశముందని,సంబంధిత శాఖ దీని పై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుకొంటున్నారు.కల్వకుర్తి పట్టణంలో పలు ప్రధాన కూడలులలో మరియు వ్యాపార సముదాయాల పక్కన రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతూ,ప్రమాదాలకు కారణం అవుతున్న వారిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## ఆరోగ్య పరిరక్షణకు ఆల్బెండజోల్ మాత్రలు

**జనగామ నవభూమి ప్రతినిధి:** విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు (పరాన్న జీవులు) నులి పురుగులను నిర్మూలించడం అత్యంత ప్రాధాన్యతని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.జాతీయనులిపురుగుల దినోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేగుల్లో ఏర్పడే నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదలమందగించడం,నీరసంరక్తహీనత చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడతారని వీటని నివారించేందుకు ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు.జిల్లాలో 1,13,888 మంది విద్యార్థులకు మాత్రలను వేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.పిల్లల పొట్టల్లో నులి పురుగులు చేరితే రక్తహీనత, ఆకలి మందగించడం, విరోచనాలు బరువు తగ్గడం సమస్యలాంటివి ఎదురవు తాయని వీటిని నివారించేందుకు ఏడాది నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వేసుకోవాలని కలెక్టర్ అన్నారు.అపరిశుభ్రత వల్లే నులి పురుగులు సంక్రమిస్తాయని చేతిగోర్లను శుభ్రంగా ఉంచు కోవాలని పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఆల్బెండజోల్ మాత్రలు వాడటం వల్ల కడపులో నులిపురుగులు తగ్గిపోతాయని వీటిని నిర్మూలించడం వల్ల రక్తహీనత నియంత్రణలోకి వస్తుందని. పోషకాహార అవసరాన్ని మెరుగు పరుస్తుదన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్,మల్లికార్జున రావు, కళాశాల ప్రిన్సిపాల్,శ్రీనివాస రావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి పీసింగ్ భాగేల్‌ను కలిసిన బీజేపీ నాయకులు చిన్న మల్లయ్య



**చిన్నంబావి ఆగస్టు 11 నవభూమి** :సోమవారం నాడు ఢిల్లీలో కేంద్రమంత్రి యస్. పీసింగ్ బాగేల్ ను కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు కురువ. చిన్న మల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి బడుగు బలహీన వర్గాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలోని చిన్నంబావి మండలంలో ఎక్కువగా ఉన్నారని ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లి మా మండల ప్రజలకు సబ్సిడీ లోన్స్ అందించాలని బడుగు బలహీన వర్గాల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని మంత్రి గారికి పుష్పగుచ్చం ఇచ్చి కోరడం జరిగింది కేంద్ర మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి చిన్నంబావి మండల ప్రజలకు సబ్సిడీ లోన్స్ అందే విధంగా చూస్తామని చెప్పటం జరిగింది కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలియజేసిన చిన్న మల్లయ్య

## జాతీయ నులిపురుగుల నివారణ



**నేరేడుచర్ల ఆగస్టు11 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెంచికల్ దీన్నే పరిధిలో %ళ్లూనూ% సోమారం నందు ఎంపిడిఓ సోమ సుందర్ రెడ్డి గారు, %ళ్లూనూ% దిర్శించర్ల నందు ఎంఈఓ సత్యనారాయణరెడ్డి గారు, %ళ్లూనూ% పెంచికల్దీన్నే నందు వైద్యాధికారి సౌమ్యశ్రీ గారు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు మింగించి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పిహెచ్ యన్ ప్రమీల, ఎంపిహెచ్ఎస్ విజయ, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్లలో సాధారణ ప్రసవం చేసిన డాక్టర్ పున్న నాగిని




**నేరేడుచర్ల ఆగస్టు11 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ఆలింగాపురం గ్రామానికి చెందిన బండ్ల మానస భర్త నరేందర్ రెడ్డి పురిటి నొప్పులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. అన్ని పరీక్షలు నిర్వహించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం అవుతావని మానసకు ధైర్యం చెప్పి తాను స్వయంగా దగ్గరుండి రాత్రి గం.10:19 ని. లకు, 2.75 %న్రా% ల బరువు ఉన్న పండంటి మగ బిడ్డకు జన్మను పోశారు. నర్సింగ్ ఆఫీసర్ స్వాతి, ఆయా జ్యోతి, దేవమ్మ ఆశా కార్యకర్త ఉన్నారు..డా.. నాగిని మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు చేయటానికి అన్ని వేళల్లో నేను అందుబాటులో ఉంటాను అని, ప్రజలందరూ సహకరించి సాధారణ ప్రసవాలకు నేరేడుచర్ల ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



**నేరేడుచర్ల ఆగస్టు11 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పురపాలిక పరిధిలోని రామాపురం నందుగల ఎంజెపి టిబిసి బాలుర గురుకుల పాఠశాల నేరేడుచర్ల జాతీయ నులిపురుగుల నివారణ వారోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేయడం జరిగింది... కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రామాపురం బస్తీ దవాఖాన డాక్టర్ సాయిరాం, పాఠశాల హెల్త్ సూపర్వైజర్ కవిత, నేరేడు చర్ల పి హెచ్ సి సిబ్బంది నరసయ్య , ఏఎన్ఎం మమత, ఆశ వర్కర్ విజయరాణి పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు

**నేరేడుచర్ల ఆగస్టు11 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పురపాలిక పరిధిలోని జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా నేరేడుచర్ల జిల్లా పరిషత్ పాఠశాల యందు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించే కార్యక్రమంలో మండల తహసిల్దార్ సైదులు ఎంపీడీవో శ్యామ్ సుందర్ రావు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు డాక్టర్ నాగిని సల్వాది శ్రీనివాస్ సి హెచ్ ఓ హెడ్మాస్టర్ మధు ఎం పి హెచ్ ఏ నరసయ్య సునీత ఉపాధ్యాయులు ఆశాలు పాల్గొన్నారు



# ఆనంద్ కుమార్ తల్లోజు ఆచారికి క్షమాపణ చెప్పాలి

## రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్



**కల్వకుర్తి,ఆగస్టు 11,నవభూమిన్యూస్:**–కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగుర్రాల రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజుభారతీయ జనతా పార్టీ ఆఫీసు కల్వకుర్తిలో ప్రెస్ మీట్ నిర్వహించారు ముందుగా కార్యక్రమంలో మొగలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ...ఈనెల ఆరో తారీఖున కల్వకుర్తి పట్టణంలో జరిగిన బిజెపి ధర్నా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారిరాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీల హామీని ప్రజల సాక్షిగా నిలదీయడంతో రాబోయే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందుతుందని భయాందోళనలకు గురై కంగుతిన్న స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఆనంద్ కుమార్45 ఏళ్లుగా ఒకే పార్టీ ఒకే జెండా ఒకే అజెండాతో పని చేస్తున్న,ఉద్యమనేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పోరాటాల సూర్యుడు,తల్లోజు ఆచారిని ఆరుసార్లు ఓడిపోయావని బీసీ కమిషన్ మెంబర్ గా పనిచేసి లోన్లు తేలేదనకించపరుస్తూ తిట్టడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు.ఆచారి ఆరుసార్లు ఓడిపోయాడని అంటున్న నువ్వు ఒక్కసారి వెనుక తిరిగి నీ వీపు నువ్వు చూసుకో...మొదటిసారి కాటన్ మిల్ ఎలక్షన్లలో చిత్తరంజన్ దాసుకాళ్లు పట్టుకొని గెలిచావు గుర్తులేదా...?ఇప్పటికీ 9 సార్లు ఓడిపోయిన నువ్వు నీ చరిత్ర ఏందో నువ్వు తెలుసుకో...కౌన్సిలర్ గా ఓటమి,ఎంపీటీసీ గా ఓటమి,సర్పంచ్ గా ఓటమి...కాటన్ మిల్లు ఓటమి.100 నుంచి 1000 ఓట్ల ఎలక్షన్లలో ఓడిపోయిన నువ్వు ఆచారినిఅనే అంతగొప్పోడివా...?మొదటి ఎలక్షన్లలో 8500 ఓట్లు,రెండవ ఎలక్షన్లలో 52 వేల ఓట్లు, మూడవ ఎలక్షన్లలో 29 వేల ఓట్లు,నాల్గవఎలక్షన్లలో 42 వేల ఓట్లు,ఐదవఎలక్షన్లలో60 వేల ఓట్లు,ఆరోసారి ఎలక్షన్లలో 70 వేల ఓట్లు కల్వకుర్తి ప్రజల చేత మన్నన పొంది కల్వకుర్తి ప్రజల ప్రేమాభిమానాలు ఆస్తులుగా సంపాదించినతల్లోజు ఆచారీని కించపరుస్తావా...?బిజెపి నుండి కాంగ్రెస్ లోకి కాంగ్రెస్ నుండి టిడిపిలోకి టిడిపి నుండి స్వతంత్ర అభ్యర్థి వైపు అక్కడి నుండి మళ్ళీ కాంగ్రెస్ వైపు కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ వైపు ఇప్పుడు టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ వైపు ఇప్పుడు చెప్పండి ఇంకా ఏ పార్టీ మిగిలింది మీకు..? అని ఘాటుగా విమర్శించారు.6సార్లుపార్టీలు మారిన నీచరిత్రను తిరిగేస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది కాదా.? అని ఎద్దేవా చేశారు.నునుగు మీసాల వయసు నుంచి 45 ఏళ్లుగా ఒకే పార్టీ ఒకే జెండాఒకే అజెండా ఒకే పార్టీలో పనిచేస్తూ ఎన్ని గొప్ప గొప్ప అవకాశాలు వచ్చినా కలలో కూడా పార్టీ మారే ఆలోచన చేయకుండా నిరంతరం కల్వకుర్తి ప్రజల గురించి తప్పా తన వ్యక్తిగత జీవితం కూడా మరచి కల్వకుర్తి ప్రజల కోసం శ్రమిస్తున్న రాజకీయశ్రామికుడు తల్లోజు ఆచారిని అవమానిస్తావా...?తల్లోజు ఆచారిబీసీ కమిషన్ ద్వారా ఏం న్యాయం చేశాడని ప్రశ్నించిన ఆనంద్ కుమార్ అసలు బీసీ కమిషన్ అంటే ఏంటో తెలుసా...? ఒక ఉన్నత విద్యావంతుడిని అని చెప్పుకుంటావు కదా..?బీసీ కమిషన్ కు నిధులు ఉండవన్న సంగతి నీకు తెలియదా...?బీసీ కమిషన్ అనేది కేవలం బీసీలకు న్యాయం చేయడానికి మాత్రమే ఏర్పడ్డ ఒక రాజ్యాంగ వ్యవస్థని నీకు తెలియదా...?ఆచారి బీసీ కమిషన్ మెంబర్ అయిన తర్వాతనే ఈ దేశంలో కేంద్రీయ విశ్వవిద్యాలయంలో,లా యూనివర్సిటీలో,ఎంబీబీఎస్ సీట్ల విషయంలో బీసీలకు 27% రిజర్వేషన్లు,అమలుపరిచారన్న సంగతి నీకు తెలియదా...? బీసీ కమిషన్ ద్వారా దక్షిణ భారతదేశంలో ఎంతోమంది బీసీ ఉద్యోగులకు బీసీ ప్రజలకు న్యాయం చేశాడన్న సంగతి మరిచిపోయావా...?మాట్లాడితే బీసీ బిడ్డ అని చెప్పుకుంటావు కదా కల్వకుర్తి పట్టణంలో గత 30 ఏళ్ళ నీ రాజకీయ చరిత్రలో ఏ ఒక్కరికి న్యాయం చేసావో..?ఏ ఒక్క బీసీని ఉద్ధరించావో చూపిస్తావా...?అని సవాలు విసిరారు.ఒక్క బీసీ నైనా రాజకీయ నాయకుడిగా ఎదగనిచ్చావా...?ఖబర్దార్ ఆనంద్ కుమార్ నీ తప్పుతెలుసుకుని తల్లోజు ఆచారికి వెంటనే క్షమాపణ చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను.... అన్నారుతదనంతరం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పదవుల కోసం పార్టీలు మారే మీరు అలుపెరుగని పోరాటయోధులైన తల్లోజు ఆచారిగురించి మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు.మొన్న ఆరో తారీకు జరిగిన ర్యాలీలో 100 మంది పాల్గొన్నారుఅనడం నీఅవివేకం ర్యాలీలో పాల్గొన్న వందలాది మంది అర్హులైన లబ్ధిదారులను కించపరచడం మీ అహంకారానికి నిదర్శనం...మీకాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ 2000 పెంచను 4000 చేస్తాం అనలేదా...?వికలాంగుల పింఛన్ 4000 రూపాయలను 6000 రూ" చేస్తాం అనలేదా..?ప్రతి మహిళకు నెల నెల2500/–రూ " ఇస్తాం అనలేదా..?ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలు తులం బంగారం ఇస్తాం అనలేదా..? ప్రతి రైతుకు రెండులక్షల రూ రుణమాఫీ హామీ మీరు ఇచ్చింది కాదా..?ఎకరాకు ప్రతి సంవత్సరం 15000/– రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వలేదా...?మీరు ఇచ్చిన 6గ్యారంటీల దొంగ హామీల మీద మాట్లాడితే ఆచారితిడతారా..?ఈ ప్రాంతంలో ఆచారిప్రజా ఉద్యమాలు గుర్తులేదా..?. కోసం ఆమనగల్ నుంచి కల్వకుర్తి మీదుగా ఎడ్లబండ్లతో పాలమూరు కలెక్టర్ ముట్టడి మరిచినావా...? పూర్తి కోసం సీఎం ఇల్లు ముట్టడి కోసం రైతులతో చలో హైదరాబాద్ పేరుతో ప్రభుత్వంతో చేసిన యుద్ధం గుర్తులేదా..?రైతులకు 9 గంటల నిరంతర విద్యుత్తు కోసం 4రోజుల దీక్ష గుర్తులేదా...? .. కార్యాలయం కోసం ఏడు రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి చావు నోట్లో తలపెట్టి సాధించింది మరిచిపోయావా..?కొత్ర నుండి కల్వకుర్తి మీదుగా తిరుపతి వరకు 1000 కోట్ల రోడ్డును మోడీతో మాట్లాడి పట్టుబట్టి తీసుకొచ్చింది మర్చిపోయావా..?ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ జడ్చర్లకు తరలిస్తే అప్పటి ప్రభుత్వంతో యుద్ధం చేసి కల్వకుర్తికి తెచ్చింది గుర్తులేదా..? కల్వకుర్తి ప్రాంతంలో ఏది సాధించాలన్న ఉద్యమాలకు ఊపిరి పోసి తన ప్రాణాలను అడ్డుపెట్టి మరి సాధించే ఏకైక నాయకుడు తల్లోజు ఆచారిఅని తెలుసు కదా..?కల్వకుర్తిలో 20 సీట్లు గెలుస్తామని గొప్పలు మాట్లాడిన నీవు గత ఎన్నికల్లో కౌన్సిలర్ ఎందుకు ఓడినావు..?కల్వకుర్తి పట్టణంలో గత ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీ సాధించిన బిజెపి పార్టీ ఎదుగుదలను భరించలేకనే కుట్రతో మాట్లాడుతున్నావని మాకు అర్థమవుతుంది...2014–2016–2023 ఆచారి గారికి కల్వకుర్తి పట్టణం లీడు వచ్చింది నిజం కాదా...?నిజాలని గుర్తుంచుకొని మాట్లాడితే మీకే మంచిది ప్రశాంతమైన కల్వకుర్తిలో ఉద్దేశ పూర్వకంగా చిచ్చులు పెట్టాలనిచూసేమీకుటిల రాజకీయం ఇకపై చెల్లదు మీరు చేసినవ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని తల్లోజు ఆచారికి క్షమాపణచెప్పాలనిడిమాండ్ చేసారుఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ సీనియర్ నాయకులు,సూర్య కృష్ణ గౌడ్,నీరుకంటి రాఘవేందర్ గౌడ్,నరేడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, పాలకూర్ల రవి గౌడ్, సురేందర్ గౌడ్, గుండోజు గంగాధర్,నాప శివ,కొల్లూరు శ్రీధర్,తగుళ్ల వెంకటేష్ యాదవ్, లక్ష్మీ నరసింహ,సాయి,తోడేటి అరవింద్ రెడ్డి,వాకిటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

### ప్రజల కడుపు నింపేందుకే

# సన్న బియ్యం పంపిణీ





**కాటారం,ఆగస్ట్ 11 నవభూమి ప్రతినిధి:**పేద ప్రజలు కడుపు నిండా నాలుగు ముద్దలు తినాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో కాటారం డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలకు నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడు తూ గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలం పాటు పేద కుటుంబానికి ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. మన ప్రభుత్వం మార్పు కోరుత వున్నదని,అందుకే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో 277 రేషన్ దుకాణాల ద్వారా అలాగే కాటారం డివిజన్ లోని 101 దుకాణాల ద్వారా నిరు పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో 60,438 మంది నూతన కుటుంబ సభ్యులు జత చేయడం ద్వారా ప్రతి నెలా 362 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ పథకం పేదవారి జీవితాల్లో మార్పు తెచ్చే పతకమని తెలిపారు.పేద ప్రజల జీవితాల్లో ప్రభుత్వం మార్పు కోరుకుంటుందని తెలిపారు. జిల్లాలో రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ నడుస్తున్నామని, గత ప్రభుత్వంలో బిల్లు కట్టక పోతే కనెక్షన్ కట్ చేశారన్నారు.పేద కుటుంబానికి ఇబ్బంది జరగ కూడదని ప్రభుత్వం ఏర్పాటు కాగానే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.గృహ జ్యోతి పథకం కింద 52 వేల కుటుంబాలకు 26 కోట్లు రూపాయలు సబ్సిడీ ప్రభుత్వం మంజూరు చేసి నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టి అందిస్తామని విడతల వారిగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ రెండు పడక గదుల ఇండ్లు ఇస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి మొదటి దశలో 3500 ఇండ్లు మంజూరు చేశామని,రానున్న రోజుల్లో ఇంటి స్థలం లేని వారికి ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.రైతు భరోసా పథకం కింద 9 రోజులలో 9 వేల కోట్లు ఇచ్చామని, 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణం మాఫీ చేశామని, 75 వేలు కోట్ల రూపాయలు రైతు సంక్షేమానికి ఖర్చు చేశామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అప్పులు చేసిన రాష్ట్రాన్ని సంక్షేమ వైపు నడిపిస్తున్నామని,ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదం ఈ ప్రభుత్వానికి ఉండాలని సూచించారు.ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళతామని తెలిపారు. విద్యా వ్యవస్థను సైతం బలోపేతం చేస్తూ ఈ ప్రాంత విద్యార్థులకు 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించ బోతున్నామని తెలిపారు. దేశ స్థాయిలో ఘన కీర్తి కలిగించేలా సరస్వతి పుష్కరాలు నిర్వహించామన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉండాలి. మా నాన్న శ్రీపాద రావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈ ప్రాంత మహిళలకు, యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మేం పని చేస్తున్నామని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ లో రేషన్ డీలర్లు ఒక్క కేజీ కూడా తూకంలో తక్కువ కాకుండా పంపిణీ చేయాలని, ప్రభుత్వం మీ సమస్య తీరుస్తుందని తెలిపారు.ప్రజా సేవలు అధికారులు ప్రజల మన్ననలు పొందాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,డీఎస్ఓ కిరణ్ కుమార్,విద్యుత్ శాఖ ఎస్ మల్సూర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల, పిఎస్సిఎస్ చైర్మన్లు ప్రశాంత్, మొండయ్య,ఉపాధి హామీ పథకం రాష్ట్ర మెంబర్ రమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**కాటారం,ఆగస్టు 11 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్ లో సోమవారం రోజున మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా కాటారం రెవిన్యూ డివిజన్ లోని ఐదు మండలాల సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మహాముత్తారం మండలానికి సంబంధించి కల్యాణలక్ష్మి చెక్కులను కూడా లబ్ధిదారులకు మంత్రి శ్రీధర్ బాబు అందజేశారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజీలో కొద్ది నెలల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన ఆరుగురి కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున వారి కుటుంబ సభ్యులకు మంత్రి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా,మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.నా



## అకాల వర్షాలకు నీట మునిగిన మొక్కజొన్న ఉల్లి కంది పంటలు



**చిన్నంబావి ఆగస్టు 11 నవభూమి:** చిన్నంబావి మండలంలోని పలు గ్రామాలలో మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు నీట మునిగిన పంట పొలలు మండలంలో అత్యధికంగా ఉల్లి, మొక్కజొన్న పంటలు అత్యధికంగా సాగు చేయడం జరిగింది ఈ పంటలు ఆరుతడి పంటలు ఈ పంటలకు వర్షాలు ఎక్కువగా పడటం వల్ల పంట పొలాలలో నీరు నిలువ ఉండి మొక్కజొన్న, ఉల్లి పంటలు చనిపోయే పరిస్థితిలో ఉన్నాయి ప్రభుత్వం త్వరగా స్పందించి రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతున్న రైతులు 2024 సంవత్సరం సెప్టెంబర్ లో లాగా కాకుండా రైతులకు సమాచారం అందించి పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతును కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న రైతులు

## ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**చిన్నంబావి అక్టోబర్ 11 నవభూమి:**జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు, %ూచీవీ% జయమ్మ పాల్గొని, విద్యార్థులకు మాత్రల వినియోగం, నులిపురుగులు పిల్లల ఆరోగ్యంపై చూపే ప్రభావం, వాటివల్ల కలిగే రక్తహీనత, బలహీనత, చదువుపై ప్రభావం వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు పైన శ్రద్ధ చూపుతారని తెలియజేయడం జరిగింది విద్యార్థులు శుభ్రత పాటించడం, చేతులు సబ్బుతో కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.మధు,ఆశా కార్యకర్త యశోద విద్యార్థులు పాల్గొన్నారు

